


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 12


# తెలంగాణ జాతిపిత 'కేసీఆర్'

**● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ● కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది జాతిపిత మహాత్మ గాంధీ అయితే, మన తెలంగాణకు స్వాతం త్ర్యం తీసుకుని వచ్చిన జాతిపిత కేసీఆర్ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం "దీక్ష దివస్" సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం లోని మల్కాజిగిరి, వినాయక్ నగర్, నేరేడ్ మెట్, అల్వాల్ మీ సేవ చౌరస్తాలలో తెలం గాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకు లు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై కేసీఆర్ చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనో ద్యమని అన్నారు. తెలంగాణ వచ్చు డో...కేసీఆర్ చచ్చుడో అనే ఉక్కు సంకల్పం తో ధీక్షబూని తన ప్రాణాలను ఫణంగా పెట్టా రన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎందరో అడ్డుప డినా కేసీఆర్ తన ధీక్షతో

మిగతా 2లో

మానసికక స్థైర్యంతో దివ్యాంగులు

## క్రీడల్లో రాణించి ముందుకు వెళ్లాలి

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయదివ్యాంగులదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా క్రీడల ఫ్లాగ్‌ను ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు మానసిక స్థైర్యంతో ముందుకు వెళ్ళాలని,హమ్ కిసిసే కమ్ నహి అనే ఆలోచన తప్పక ఉన్నప్పుడే మానసిక స్థైర్యం పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ రంగాల్లో

మిగతా 2లో

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులకు మహర్దశ

## హఫీజ్ పేట్‌లోని కైదమ్మ కుంట చెరువును అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను సుందరీకరిస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువులను సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను అరెకపూడి గాంధీ ఇరిగేషన్, జలమండలి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగల దో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణ నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు డీఈ రాజశేఖర్ ,ఏఈ గులాం మొయినుద్దీన్, జిహెచ్ఎంసీ అధికారులు డీఈ శ్రీదేవి, ఏఈ ప్రతాప్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు సుదేశ్, సాదిక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్‌లో ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్

- పోటీలలో పాల్గొన్న 8 బ్రాంచ్‌ల విద్యార్థులు
- పోటీల్లో సత్తా చాటిన వనస్థలిపురం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు ప్రాంతం ఇంజాపూర్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఏ.హెచ్.పి.ఎస్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ జరిగాయి. దీనికి ముఖ్య అతిథులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, శ్రీ మతి రూపారెడ్డి, కె. కౌశిక్‌రెడ్డి, బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి దాదాపు 8 బ్రాంచ్ ల నుండి అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు వివిధ విభాగాలలో ఈ పోటీలలో పాల్గొన్నారు. వనస్థలిపురం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కూడా ఈ పోటీలలో పాల్గొని తమ విశేష ప్రతిభను కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని గెలుచుకున్నారు. వివిధ విభాగాలలో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు మెడల్స్, సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని తద్వారా వారు అన్ని రంగాలలో ముందుకు దసుకు వెళతారని, దీని కోసం తమ విద్యా సంస్థలు పిల్లలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నామని వారు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఇలాంటి ప్రోత్సాహకాలను ఇవ్వాలని వారు కోరారు. విజేతలైన తమ పిల్లల ఆనందోత్సవాల నడుమ ఈ కార్యక్రమం ఎంతో సందడిగా జరిగింది.

# దీక్షా దివస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుంది-ఎర్రోళ్ల శ్రీనివాస్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : దీక్షా దివస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుందని ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. దీక్ష దివాస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుందన్నారు. ఒక నిర్ణయం రాష్ట్ర రాజకీయాలను తెలంగాణ భవిష్యత్తును మార్చిందన్నారు. తెలంగాణ జైత్రయాత్రో లేదా కేసీఆర్ శవయాత్రో అని నినదించి 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని గుర్తు చేశారు. అదే సరికొత్త చరిత్రకు నాంది పలికిందని పేర్కొన్నారు.ఉద్యమ కాలంలో కూడా కనిపించని నిరంకుశత్వాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదర్శిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి కారణం కేసిఆర్ చేసిన దీక్ష దివాస్ వల్లే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ఎవరి ప్రాణాలు పణంగా పెట్టొద్దు నేనే దీక్ష చేస్తానని విద్యార్థులు, ఉద్యమకారులు అంత కదనరంగంలో దుకండీ అంటూ దీక్ష సాగించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ దీక్షకు మద్దత్తుగా ఉస్మానియా యూనివర్సిటీలో సాగిన ఉద్యమం, విద్యార్థులు చేసిన పోరాటం యావత్తు తెలంగాణను ఉద్యమం వైపు మల్లించిందన్నారు. కెసిఆర్ పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగితే, నేడు ప్రజాపాలన పేరుతో నిర్బంధాలకు గురిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. చారిత్రాత్మకమైన దీక్షా దివాస్ రోజును గుర్తు చేస్తూ ఓయూ లో ఫ్లెక్సీలు వేస్తే వాటిని చింపేయడం, ఓయూ లో పోలీసులను నింపేయడం, ప్రజాస్వామ్య విలువల్ని తుడిచివేయడమే అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు విద్యా సాగర్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తొట్ల స్వామి, కడారి స్వామి, తుంగ బాలు, కోతి విజయ్ రాష్ట్ర నాయకులు శిగ వెంకటేష్,జంగయ్య,హరిబాబు,శశిపాల్ శశిపాల్, నవీన్ గౌడ్,దశరథ్, కాటం శివ, బొల్లు నాగరాజు, నాగారం ప్రశాంత్, కొంపెల్లి నరేష్,మిథున్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర, రాకేష్,రామకృష్ణ గ్రేటర్ విద్యార్థి విభాగం నాయకులు నితీష్, నవీన్, ప్రశాంత్, రాహుల్, విశాల్, రెహమాత్, ఆఫ్రిద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ అవగాహన కార్యక్రమం




అమీర్ పేట,మేజర్ న్యూస్:సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ ఇటీవల అత్యంత ప్రభావవంతమైన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ప్రచారాన్ని సైబర్ క్రైమ్ బ్రాంచ్ విభాగానికి చెందిన డి. విజయ్ కుమార్ ప్రారంభించగా,ఎండి తురాబ్ లక్డావాలా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖ ఓస్వాల్ నాయకత్వం వహించారు. ఈ విషయమై నిర్వాహకులు మాట్లాడుతూ సంస్థ తీసుకున్న చొరవ ఒక చురుకైన వీధి నాటకం (నుక్కడ్ నాటక్) తో ప్రారంభమైందన్నారు. సోషల్ మీడియా అంతటా 10 రోజుల డిజిటల్ అవగాహన ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా మీమ్స్, ఈమెయిలర్‌లు,సమాచార పోస్టులు, ఐపీఎస్ అధికారి డా. మహేందర్ రాథోడ్ రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా రూపొందించారన్నారు. పూజా చౌటియా,గ్రిష్మా షా దోషి,మితాలి భదోటారియా,మోస్మి జైన్,చేతాలి ప్రదర్శించిన ఈ వీధి నాటకం,నిజ జీవిత సైబర్ బెదిరింపులను,మోసాలను హాస్యం, సులభంగా అర్థమయ్యే కథా కథనం ద్వారా హైలైట్ చేసి ప్రేక్షకులను ఆకట్టుకుందని వెల్లడించారు.

# సందేశాత్మకంగా పొత్తూరి వ్యాసాలు.. 'ప్రకాశకిరణాలు'!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃప్రకాశ కిరణాలు -సంపాదకీయ వ్యాసాల సంకలనం పొత్తూరి సుబ్బారావు కలం నుండి వెలువడింది. సాహితీకిరణం మాసపత్రి సంపాదకీయాలు ఇవి. 2014-2025 వరకు మాసపత్రికలో వచ్చిన వ్యాసాలను పుస్తకంగా తీసుకువచ్చారు. 65వ్యాసాలు200పేజీల్లో విస్తరించాయి. కౌమారాన్ని కమనీయం కావించకోవాలనే వ్యాసం తొలి వ్యాసం. జువైనల్ జస్టిస్ పై వచ్చిన సంస్కరణల గూర్చి ఈ వ్యాసం రాయబడింది. మైనర్లు హింసవైపు వెళ్ళకుండా ఉండాలని రచయిత కోరుతున్నారు. యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలనే వ్యాసంలో యువజన దినోత్సవాలు సాంస్కృతిక కార్యక్రమా లకు పరిమితం కాకుండా యువతను దేశానికి బలమైన శక్తిగా ఎదిగేలా నేతలు ప్రణాళికలతో ముందుకు రావాలని పొత్తూరి సుబ్బారావు పేర్కొన్నారు. మాతృభాషకు మహర్దశ పట్టేనా-వ్యాసంలో భాషాభివృద్ధి ఉద్యమాలు సాగాలని,రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషాసాహిత్యాలను కాపాడలనే సంపాదకుని అభిమతం గొప్పది, మాతృభాషాదినోత్వవాలకే పరిమితం కాకుండా నిరంతరం మాతృభాషా పరిరక్షణ ఉద్యమంలా ఉండాలనే సూచన బావుంది. కొత్తదారులో పయనిస్తున్న బాలసా హిత్యం, ఆటలాడండి బాబు ,పరిమళభరిత జీవి తాలు, ఆకలి రాజ్యం,స్వేచ్ఛకోసం.. ఇలా వ్యాసాలు ఆలోచనాత్మకంగా, సందేశాత్మకంగా ఉన్నాయి. మంచి సంపాదకీయాలను అందించారు పొత్తూరి సుబ్బారావు!

# తెలంగాణ జాతిపిత 'కేసీఆర్'




**మొదటి పేజి తరువాయి :** ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన త్యాగాలను స్మరించే ందుకు "దీక్ష దివస్"ను మల్కాజిగిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంత రం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి "జై కేసీఆర్, జై తెలంగాణ" అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తూ భారీ వాహనాల తో ర్యాలీగా కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గండి మైసమ్మ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, రాష్ట్ర ఏంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏ.కే. మురుగేష్, బద్దం పరుశు రాంరెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మోనార్ భాగ్యా నంద్, మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, జోగు శ్రీనివాస్, దుంబాల సత్తయ్య, బుద్ధి నర్సింగ్ రావు, డోలి రమేష్,మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్, మండలి చిన్నయాదవ్, తులసీ సురేష్, హేమంత్ పటేల్, నవాబ్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, ఢిల్లీ పరమే ష్, హేమంత్ రెడ్డి, సంపత్ యాదవ్, సాయి గౌడ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మానసికక స్థైర్యంతో దివ్యాంగులు

# క్రీడల్లో రాణించి ముందుకు వెళ్లాలి

**మొదటి పేజి తరువాయి :** దివ్యాంగుల కోటా అమలు చేయడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు,క్రీడల్లోకూడా రాణించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ క్రీడా కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థిని,విద్యార్థులు సుమారు 1500 మంది పాల్గొనడంతో జిల్లా కలెక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ క్రీడల నిర్వహణ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రీడల్లో భాగంగా దివ్యాంగులైన బాల బాలికలు,మహిళలు,పురుషులకు నాలుగు కేటగిరిల్లో మూడు క్రీడలను షాట్‌పుట్,రన్నింగ్,చెస్‌పోటీలు ,బధిర,వినికిడిలోపం ఉన్న వారికి షాట్ పుట్ జావలీస్ త్రో, రన్నింగ్,మధో వైకల్యం,ఉన్న వారికి షాట్‌పుట్,రన్నింగ్ క్రీడలను చేపట్టడం జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దివ్యాంగులు ఆనేక క్రీడల్లో రాణించి దేశం గ ర్వించదగ్గ విశిష్ట పథకాలను అందుకోవటం జరుగుతుందని,వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ముందుకు వెళ్ళాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు క్రీడా ఫ్లాగ్‌ను ఆవిష్కరించి మార్చ్ ఫాస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్,దివ్యాంగ సంఘ ప్రతినిధులు కొల్లి నాగేశ్వర్‌రావు,గంగారాం,నారా నాగేశ్వర్‌రావు,పి.శ్రీనివాస్‌రావు,పి.వేంకటేశ్వర్లు,ఎన్జీవో ప్రతినిధులు పి. ఈ.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# బాలు పాటలు



శ్రీరామ్ దూర్వాసుల ( స్వరలహరి)- శారదా సాయి (ఆనంద భైరవి) సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది. ఎస్పీ బాలు మధుర గీతాలను ఆల పించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# దీక్ష- దివాస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పి మైలురాయిగా నిలిచిన దీక్ష దివాస్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం నందు దీక్ష దివాస్ సందర్భంగా పార్టీ జెండాని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గండి మైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కు వెల్లారు. అనంతరం

కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకి ఇవాళ శుభకరమైన రోజు అని అన్నారు. ఎందుకంటే మనకు తెలంగాణ రాష్ట్ర సాధన ఎన్నో ఏళ్లుగా కష్టపడిన రానీ తెలంగాణను కెసిఆర్ 2001లో పార్టీని స్థాపించి ఉద్యమం నడిపించారన్నరు.తెలంగాణ ప్రజలందరికీ ఏకతాటిపైకి తీసుకువచ్చి 29 నవంబర్ 2009 దీక్ష చేపట్టి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి ప్రారంభించి పది రోజులు దీక్ష చేయడం వలన ఆరోజు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణని గత్యంతరం లేని పరిస్థితిలో 9 డిసెంబర్ 2009 నాడు తెలంగాణ నీ ప్రకటించారన్నారు. 2 జూన్ 2014 రోజు నా తెలంగాణను ఏర్పాటు చేసి ప్రజలకు విముక్తి కలిగించిన దాంట్లో కేసీఆర్ విజయం సాధించమన్నారు. తెలంగాణ ప్రజలు మర్చిపోలేని రోజు అలాగే ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అలాంటి పరిస్థితులను తెలంగాణ ప్రజలకి చూపిస్తున్నారు. కావున మరొకసారి తెలంగాణ ప్రజలందరూ కూడా కేసీఆర్ వైపు ఉండి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, రామచందర్, రవీందర్ రావు, నరసింహారెడ్డి, మోహన్ రావు, మల్లయ్య, శేఖర్, బండప్ప, యాదగిరి, ప్రవీణ్, బాబు, విక్రమ్, చిన్న, సోమేష్ ,అరవింద్, రవి, మోహన్ చారి, శ్రీనివాస్, జై, కుమార్, వెంకటేశ్వరరావు, సంతోష్, నవీన్, హరి, అనిల్, ప్రవీణ్, మల్లేష్, నవీన్ చారి, వెంకట్, మహేష్, మురళి, సతీష్, రామ్మూర్తి, సాయి, రాము, మాధవి రెడ్డి, శైలజ, రాధిక, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభం



ముషీరాబాద్ ,మేజర్‌న్యూస్ : కవాడిగూడ డివిజన్లోని కొత్త బజారులో 55లక్షల బడ్జెట్‌తో పైపు లైన్ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ,రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్‌నేత ముఠాజయసింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మౌలాలిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో అధ్వాన్నం గా మారిన రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ హామీనిచ్చారు. శనివారం ఆమె, సాయినాథాపురం కాలనీ సెక్రటరీ విశ్వనాథంతో కలిసి మార్కెట్ రోడ్డును పరిశీలించారు. మార్కెట్ రోడ్డు ఎంత దయనీయ స్థితిలో ఉందని, ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు ప్రతిపాదన దశలోనే ఉందని ఇకనైనా రోడ్డు వేయించాలని విశ్వనాథం కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ... సాయినాథాపురం మార్కెట్ రోడ్డు తప్పకుండా వేయిస్తానని చెప్పారు.

ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి 12వ సమా వేశంలో తాను రోడ్ల సమస్యను మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళానని తెలిపారు. డివిజన్ కు రూ 2 కోట్లు నిధుల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ నిధులు విడుదల కాగానే మౌలాలిలో ఈ రోడ్ల అన్నీ తప్పకుండా అభివృద్ధి చేస్తానన్నా రు. అనంతరం ఆమె మెహదీ జంగ్ కాలనీ లో పర్యటించారు. ఈ కాలనీలో కూడా మెయిన్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ దగ్గర సీసీ రోడ్డు వేయిస్తానని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంజె కాలనీ వాసులు ప్రసాద్ చౌదరి, శాంతారావు, దేవేందర్ జీ తదితరులు పాల్గొన్నారు.



# యూసఫ్‌గూడ యువ రెజ్లర్‌కు స్వర్ణం

## సిద్ధస్మరణ్ యాదవ్‌కు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అభినందనలు!



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌కు చెందిన యువ రెజ్లర్ ఎం. సిద్ధస్మరణ్ యాదవ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఈ విజయంతో యూసఫ్‌గూడ డివిజన్, శ్రీకృష్ణ నగర్‌కు చెందిన సిద్ధస్మరణ్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు నవీన్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ %ూ+ఖీ% అండర్–17 %డ% అండర్–19 ఫ్రీస్టైల్, గ్రీకో–రోమన్ స్టేట్ రెజ్లింగ్ ఛాంపి యన్‌షిప్ – 2025లో సిద్ధస్మరణ్ యాదవ్ విజేతగా నిలిచాడు. ఈ పోటీలు నాంపల్లిలోని రెడ్ హిల్స్ ప్లేగ్రౌండ్‌లో జరిగాయి. 130 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్: అండర్–17, అండర్–19 విభాగాలలో ఫ్రీస్టైల్, గ్రీకో–రోమన్ శైలి రెండింటిలోనూ హైదరాబాద్ జిల్లా జట్టు తరపున సిద్ధస్మరణ్ పాల్గొన్నాడు. విజేత పేరు: ఎం. సిద్ధస్మరణ్ యాదవ్ తండ్రి ఎం. మల్లికార్జున్ యాదవ్ శ్రీకృష్ణ నగర్ మంచి పేరుగల వ్యక్తి. విభాగం: 17 ఏళ్ల సిద్ధస్మరణ్ యాదవ్ 130 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించి, తన ప్రతిభను చాటాడు.ఆల్–ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక:ఈ రాష్ట్ర స్థాయి విజయం ద్వారా, సిద్ధస్మరణ్ యాదవ్ ఆల్–ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్ కోసం అధికారికంగా ఎంపికయ్యాడు. అనంతరం ఎంపికైన తెలంగాణ జట్టు యూ–17 మరియు యూ–19 నేషనల్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ జాతీయ ఛాంపియన్‌షిప్ ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్లో జరిగింది. స్థానిక యువకుడు రాష్ట్రం. దేశ స్థాయిలో రాణించడం పట్ల ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS, AT:HYDERABAD**

O.S.No.4594 OF 2025

Between:

1. SMT. BAKI LAKSHMI&THREE OTHERS ...PLAINTIFFS

A N D

1. Tahsildar, SHAIKPET Mandal, Hyderabad district
2. All concerned ...DEFENDANTS

To,

All Concerned,

NOTICE

Take notice that the plaintiffs have filed a suit for declaration, seeking to declare their legal status as the legal hairs of late BAKI NARAYANA, who died on 17-03-2024. The said case has been posted to 08-12-2025 for filing of objections, if any, from the general public.

Any person having an objection to the said declaretion may appear before the said court on 08-12-2025 at 10-30 AM, either in person or through lawyer, failing which matter will be decided on the basis of merits and material available on record.

//BY ORDER OF THE COURT//

**S. MANIK RAO,** Advocate,
Off:Villa No.11, Pavani Harmoni Community, Velly View,
Bndlagudajagir, Hyderaba -86
Cell: 9949 66 2455

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



## అన్ని కాలనీలలో పార్కుల సుందరీకరణకు చర్యలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పీవీఎన్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనుల ను పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటా నని ఈస్ట్ ఆనంద్ బాగ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయ న, డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ పార్క్ లో సుందరీకరణ పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశా రు. డివిజన్ పరిధిలోని వివిధ పార్క్ ల సుందరీ కరణకు తగిన చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు.పివిఎన్ కాలనీ పార్క్ లోపల సుందరీకరణ పనులలో భాగంగా త్వరలోనే జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేయిస్తా నని చెప్పారు. అదే విధంగా ఈ కాలనీలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ సదుపాయా లను కల్పిస్తానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ పీ వీ ఎన్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు వేముల వెంకటేష్, యాద గిరిరెడ్డి, బాల్ రెడ్డి, నర్సరాజు, శ్రీరాములు, బుచ్చయ్య, నరసింహారెడ్డి, దశరథ్, కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, సచి న్, హరికిషన్, కిషోర్, వినయ్, ఎస్ఎఫ్ఏ శేఖ ర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన



కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ కాలనీలో రూ. 19 లక్షల 90 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేను శనివారం జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గం, ఖాజాగూడ, కుమ్మరి బస్తీ, నానక్‌రామ్ గూడా, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీ వంటి ప్రాంతాలలో సీసీ రోడ్లు దెబ్బతినడంతో స్వల్ప వర్షానికే గుంతల్లో నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో తక్షణమే కొత్త రోడ్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతమైందని, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తున్నారని, పెరుగుతున్న జనాభా దృష్ట్యా పలు రోడ్లను వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన నిధులు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు.దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, ప్రస్తావించిన సమస్యలపై తక్షణమే అంచనా వేసి, అవసరమైన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల సూచన





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తు వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన పోరాటం చేసి తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బి.మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మహేందర్ రెడ్డి, శంకర్ గౌడ్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్ష్యులు పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఆశయాలు అలాగే ప్రజల సంక్షేమానికి ఆయన రూపొందిచుకుంటున్న ప్రతిపాదనలను ప్రజలకి వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రభుత్వం దృషికి తీసుకవెళ్ళి వాటికి సాధ్యమైనంత త్వరలో పరిష్కారాం లభించే విధంగా అలాగే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తు ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు రాధారాం రాజలింగం, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్, నేతలు దామోదర్ రెడ్డి, ముమ్మారెడ్డి, ప్రేంకుమార్, సంపత్ నాయక్, వీర, మహిళా నేతలు కావ్య, శిరిష , పలు జిల్లాల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర కమిషనరేట్ పరిధిలో 13 మంది పదవీ విరమణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు శనివారం నగర పోలీస్ కమీషరేట్ పరిధిలో 13 మంది పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సోసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ సి.పి. తఫ్సీర్ ఏక్బాల్,హైదరాబాద్ అధ్యక్షులు నల్ల శంకర్‌రెడ్డిలు పాల్గొని,పదవీ విరమ ణ పొందిన వారిని శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహ్మద్ ఆసిఫ్ ఖాన్,జాయింట్ సెక్రెటరి సి. నవీన్‌కుమార్, కోశాధికారి జి.ఎం.ఎస్. విక్టర్,డైరెక్టర్లు కె. రత్నకుమారి,ఏ .ఎస్.డి.శాంతి, ఎం. కేశవ్,డి.లక్ష్మణ్‌కుమార్, కో-ఆప్టేడ్ సభ్యులు శ్రీశైలం, కె. జనార్ధన్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# పురాకృతి వార్షిక కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపురాకృతి 11 వ వార్షికోత్సవం, ప్రముఖ రంగస్థల నటులు స్వర్గీయ పుట్రేవు రాధాకృష్ణ మూర్తి 94వ జయంతి సందర్భంగా డిసెంబర్ 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నాం 2 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో భక్తి రస ప్రధానమైన రెండు పౌరాణిక నాటకాలు భూ కైలాస్, భక్త ప్రహ్లాద ప్రదర్శించ బడుతున్నాయని పురాకృతి నిర్వాహకులు పుట్రేవు నాగేశ్వర్‌రావు ప్రతికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు సీనియర్ కళాకారులు నలుకుర్తి గాబ్రియేల్, శ్రీ మతి గంధం రాజేశ్వరి లను నాటక రంగానికి వారు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానిస్తున్నామని తెలియజేశారు. రెండు ప్రతిష్టాత్మకమైన నాటక సమాజాలు సమర్పించబోతున్న ఈ నాటకాలు తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రజాదరణ పొంది, రస హృదయాలను బాగా ఆకట్టుకున్నాయని, హైదరాబాద్ వాసులు కూడా ఈ సదవకాశాన్ని వినియోగంచుకొని పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ రెండు నాటకాలను చూసి ఆనందిస్తారని నిర్వాహకులు ఆశించారు. కేంద్రీయ విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా. డి.ఎస్.ఎన్ మూర్తి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవహరిస్తారని వారు తెలిపారు.

## నోములకు అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీదల బస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త నోముల ప్రకాష్‌కు ఆహ్వాన పత్రికను అందజేసిన బీదల బస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు.

## మెహిదీపట్నం రైతుబజార్‌వద్ద సౌత్ వెస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"జాగృత్‌హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా శనివారం సౌత్ వెస్ట్ జోన్ పోలీసులు "సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం" ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అదనపు సి.పి. ఎం. శ్రీనివాసులు ప్రత్యేకంగా అదనపు డి.సి.పి. వి. అరవింద్‌బాబు,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి.జి. చంద్రమోహన్,ఏ.సి.పి.లు కిషన్‌రావు,సుదర్శన్,మహ్మద్ మున్వర్‌తోపాటు అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ.లతోకల్సి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర అదనపు సి.పి. ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ సౌత్ వెస్ట్ జోన్‌లోని ప్రజల్లో సైబర్ నేరాల గురించి అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని,నగర పోలీసులు సైబర్ నేరాలను ఏదుర్కొవడంలో ఏప్పటికి ముందుంటారని ఆయన చెప్పారు. నగర ప్రజలు సైబర్ నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలని,వారి మాయలోపడి మోసపోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్‌నుంచి వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కన్వెన్షన్‌లో నేడు ఆచార్య వాసుదేవ సంస్మరణ సభ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 11.30 గంటలకు సచివాలయనగర్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో స్వర్గీయ ఆచార్య వాసుదేవ సంస్మరన సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బి.ఎన్.ఆర్ ఆర్ట్స్ వారిచే శ్రీ కృష్ణ రాయభారం (ఘట్టాలు ) నాటక ప్రదర్శన ఉంటుందని అభిమానులు, శ్రేయోభిలాషులు, కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మూడు పార్టీల ప్రాతినిధ్యంతో సమస్యల వలయంలో ఖాద్రి కాలనీ

## ప్రభుత్వ సహాయానికి నోచుకోని 2 వందల సంవత్సరాల చరిత్ర గల దర్గా

## సమస్యల పరిశీలన కొరకు మేయర్‌ను పంపిస్తా

## కాలనీవాసులకు తెలంగాణ స్పీకర్ భరోసా



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి కృషి చేస్తానని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ హామీ ఇచ్చారు.దర్గా అధ్యక్షులు రిజ్వాన్పాష ఖాద్రి ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వచ్చారు. కాలనీ ప్రతినిధులు, దర్గా అభివృద్ధి ప్రతినిధుల నుండి మన స్వాగతం అందుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్గాలో ప్రత్యేక ప్రార్తనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా అధ్యక్షులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మూడు పార్టీల ప్రతినిధులు మధ్య మా కాలనీ లో మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రజాప్రతినిధులను జిహెచ్ఎంసి అధికారులను కలిసిన ఫలితం శూన్యమని పేర్కొన్నారు. కలిసిన ప్రతిసారి తూతూ మంత్రంగా కాలనీలో పర్యటించి వెళ్ళటం పరిపాటయింది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా 200 సంవత్సరాల చరిత్ర ఉన్న మా దర్గా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని దర్గా అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాద్రి కాలనీ అభివృద్ధికి, హాజరత్ సయ్యద్ ఇమాం అలీ షా ఖాద్రి దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కాలనీ సంక్షేమ సంఘానికి హామి ఇచ్చారు. స్తానిక ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోనందున ఏకంగా మేయర్ను కాలనీ కి వంపించి నిధుల మంజూరు చేయిస్తానని ప్రకటించారు.

రిజ్వాన్పాషనివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. 2 ఎకరాల విస్తీర్ణంలో రెండు శాతాబ్దాల చరిత్ర గల దర్గా ప్రత్యేకతలను తెలుసుకొని స్వయంగా చూసి సంతోషం వ్యక్తం చేశారు. దర్గా వద్ద కనీస మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వాల నుండి గానీ ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని దర్గా పెద్దలు రిజ్వాన్పాష, మహ్మద్ ఖాద్రీ, జైనుల్ అబిదూన్ స్పీకర్ దృష్టికి తీసుకపోయి ఆవేదన వ్యక్తం చేశారు. తామే సొంత ఖర్చులతో కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని సంవత్సరానికి ఒక నెల పెద్ద స్థాయిలో వేలాది ప్రజలతో ఉర్సు జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్బినగర్ మున్సిపాలిటీకీ, హస్తినాపురం జిహెచ్ఎంసి డివిజను దూరంగా చంద్రాయనగుట్ట, బాలాపూర్ సరిహద్దుల మధ్యన ఉండటమే తమకు శావంగా మారిందని వాపోయారు. ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఫలాలు పొందలేక నేటికీ పేదరికంలోనే ఇబ్బంది వడుతున్నామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ జమీర్, జనరల్ సెక్రటరీ సయ్యద్ అబ్బాస్, ఉపాధ్యక్షులు ఖయ్యూం, రషీద్ జాబ్రి, నిజాముద్దిన్ తదితర కాలనీ ప్రజలు వాపోయారు. మూడు వేల మైనార్టీ జనాభాతో గల తమ కాలనీలో అంతర్గ మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నాము. మన చరిత గల పురాతన దర్గాను విస్తరిస్తూ ఆధునిక హంగులతో అన్ని వసతులతో పునర్మించాలనీ, హైమాస్ట్ లైట్లు, సిసి రోడ్లు, అందర్ డ్రైనేజీలు నిర్మించాలని, విద్యుత్తు లో ఓల్టేజి సమస్య తీర్చాలనీ, బస్తీ దవాఖాన, ఉర్దుపాఠశాల, పార్కు, జిమ్ సెంటర్ మంజూరు చేయాలని కోరగా స్పీకర్ స్పందించి తక్షణమే జిహెచ్ఎంసి మేయర్ను కాలనికి వంపిస్తానని కాలని ప్రజలకు హామి ఇచ్చారు.



# రాష్ట్రసాధన స్వప్నాన్ని సాకారం చేసిన కేసిఆర్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ఉద్యమ రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమాన్ని సాగించి, రాష్ట్రసాధన స్వప్నాన్ని సాకారం చేసారని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆద్వర్యంలో గండి మైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణా రావు, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంగా అవతరించిన నాటినుంచి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బంగారు తెలంగాణగా ముందుకు సాగిందాన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో నాలుగున్నర కోట్ల ప్రజలు స్వరాష్ట్ర ఆకాంక్షతో ఉవ్వెత్తున ఎగిసిన క్షణం.. ప్రత్యేక తెలంగాణ దిశగా కీలక ముందడుగు పడిన అపూర్వ ఘట్టం నవంబర్ 29, దీక్షాదివస్ అని తెలిపారు. కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మళ్లీ ఒకసారి సంకల్పం తీసుకొని, కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# 'స్థానిక ఎన్నికలను నిలిపివేయాలి': ఎర్ర సత్యనారాయణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నచౌక్‌లో ధర్నా నిర్వహించారు.మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,జస్టిస్ చంద్రకుమార్, పలు బీసీ సంక్షేమ సంఘాల నేతలు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్ ధర్నాకు సంఘీభావం తెలిపారు. రాష్టరప్రభుత్వం తక్షణమే స్పందించి సర్పంచ్ ఎన్నికలు ఆపివేయాలని ఎర్రసత్యనారాయణ( అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం)పేర్కొన్నారు.విద్యా,ఉద్యోగ,కాంట్రాక్టు తదితర రంగాల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కోర్టులను తప్పు పట్టేది లేదని ,పార్లమెంట్‌లో కొత్తగా బిల్లును ప్రవేశపెట్టి రాజ్యాంగసవరణ చేసి బీసీ రిజర్వేషన్లను సాధించాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్స్ ద్వారా బీసీలకు శిక్షణాసంస్థలు నెలకొల్పాలని బండార పేర్కొన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధిలేదనేది స్పష్టమైందన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన డిమాండ్‌తో ఆగిపోకుండా చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించేందుకు బీసీ ఉద్యమం ముందుకు రావాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపెట్టాలని సూచించారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్, బీజేపీలు రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేసాయని ఆరోపించారు.నాగుల శ్రీనివాస్ యాదవ్,ఏ.సంతోష్‌కుమార్,నందికంటి సాయికుమార్, డప్పు స్వామి,పి.పద్మారావు,వేముల రామకృష్ణ తదితర బీసీనేతలు, బీసీ విద్యార్థి సంఘాల నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# శివానంద రిహాబిలిటేషన్ ఆసుపత్రిలో రోగులకు, పాలు పంపిణీ చేసిన బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం దీక్షా దివస్ సందర్భంగా కూకట్ పల్లి లోని శివానంద హాస్పటల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నేతలు చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, నిఖిల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నంది కంది ఆలయ నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

### నక్షత్ర ఆకారపు లేఅవుట్, నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాల అధ్యయనం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొదటి సంవత్సరం విద్యార్థులు సంగారెడ్డి జిల్లాలోని చారిత్రాత్మక నంది కంది ఆలయానికి స్కెచింగ్ విహారయాత్ర చేసి, దాని నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, సందీప్ కాసిన మార్గదర్శకత్వంలో, విద్యార్థులు ఆలయ నక్షత్ర ఆకారపు లేఅవుట్, దాని నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాలను అధ్యయనం చేశారు. ఆచరణాత్మక స్కెచింగ్ ద్వారా డిజైన్ అంశాలను నిశితంగా పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి, డాక్యుమెంటు చేయడానికి వారిని ప్రోత్సహించారు. ఇది దృశ్య, జ్ఞాపకశక్తిని పదును పెట్టడంతో పాటు, డిజైన్ సున్నితత్వాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడింది.విలక్షణమైన రేఖాగణితం, అద్భుతమైన రాతి నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన నంది కంది ఆలయం, సాంప్రదాయ భారతీయ వాస్తుశిల్పంలో రూపం, నిర్మాణం, అలంకారాల సామరస్యాన్ని అర్థం చేసుకోవడానికి స్ఫూర్తిదాయకమైన అభ్యాస వాతావరణంగా తోడ్పడింది. ఈ సందర్శన యువ వాస్తుశిల్పులలో అనుభవపూర్వక అభ్యాసంతో పాటు, వారసత్వ కట్టడాల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి ఉపకరించింది. ఇటువంటి క్షేత్ర సందర్శనలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడమే గాక, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పట్ల లోతైన అవగాహన, అపేక్షలను పెంపొందిస్తాయని అధ్యాపక సమన్వయకర్తలు అభిప్రాయపడ్డారు. నిర్మాణ సారాన్ని సంగ్రహించగల సామర్థ్యానికి నిదర్శనంగా విద్యార్థుల స్కెచ్ లు నిలవడమే గాక, తరగతి గది భావనలను వాస్తవ ప్రపంచ అన్వేషణతో అనుసంధానించాయి.



రామకృష్ణ నగర్ లో గల జి .యు .టి హైస్కూల్లో అంగన్వాడి కేంద్రాన్ని కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి. విజయ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, చంద్రా రావు, ఐ. సి.డి.ఎస్.ప్రాజెక్టు సూపర్వైజర్ లవ కుమారి, ఎస్.ఎల్. ఎస్. సభ్యులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# సబ్బండ వర్గాల సంక్షేమ రథసారధి కేసీఆర్

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్




కొంపల్లి మేజర్ న్యూస్ : సబ్బండ వర్గాల సంక్షేమ రథసారధి కేసీఆర్ అని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ లో భాగంగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ బి.ఆర్.ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయం గండి మైసమ్మకు వంద మందితో కార్పొరేటర్ బుద్ధ నరసింహ యాదవ్ బయలుదేరి వెళ్లారు.

# అర్చక ఉద్యోగుల జీవో 121 సవరణ చేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కు తెలంగాణ దేవాదాయ అర్చక ఉద్యోగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కరుణం మహేష్ శర్మ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. శనివారం ఈ సందర్భంగా వారు కమిషనర్ కు వివరిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా అర్చకుల పరిచారకుల ముఖ్య అర్చకుల ఇతర ధార్మిక సిబ్బందికి చెందిన ప్రత్యక్ష రిక్రూట్మెంట్స్ నోటిఫికేషన్ ను తక్షణమే రద్దు చేయాలని సూచించారు. ప్రశాబ్దానికి పైగా దేవాలయాలు సేవలందిస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయుటకు జీవో 121 ను సవరణ చేయాలని కోరారు కారుణ్య నియామకాల్లో ఉద్యోగులకు గ్రాంటింగ్ ద్వారా జీతాలకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు , అర్చక ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షులు కాందూరి కృష్ణమాచారి, అర్చక ఉద్యోగుల అధ్యక్షుడు చింతపట్ల బద్రీనాథ్



వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర శర్మ గ్రేటర్ అధ్యక్షుడు బండారి జగపతి, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

● అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ● రవీంద్ర భారతిలో సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ 40వ వార్షికోత్సవ వేడుకలు తరంగ్ పేరిట రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని అంబర్ పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, న్యూ ఎరా కళాశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని సూచించారు. నేటి యువత సెల్ ఫోన్ లలో ఆన్ లైన్ గేమ్స్ ఆడుతూ.. జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆయా రంగాలలో రాణించాలన్నారు. న్యూ ఎరా కళాశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఉజ్వలమైన తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ జె. రాజశేఖర్ రెడ్డి సభకు స్వాగతం పలికారు. సభకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# డిసెంబర్ 4 నుంచి 6 వరకు నగరంలో అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సదస్సు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : ఐఐటీలో ఆధ్వర్యంలో డిసెంబర్ 4 నుంచి 6 తేదీ వరకు మూడు రోజులపాటు "అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సదస్సు" ను నిర్వహించనున్నట్లు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ అధ్యక్షుడు హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ఆచార్య బిఎస్ మూర్తి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక (పోస్టర్) ను సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. వి.ఎస్. నారాయణ మూర్తి, డాక్టర్ సంజయ్ కుమార్ ఝా, నిర్వాహక సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ సదస్సు లో దేశ విదేశాల నుండి 1400 మంది ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.సాంకేతిక సమావేశం లో లోహశాస్త్ర%శీ% లోని వివిధ విభాగాల గురించి కూలంకశంగా చర్చిస్తారని తెలిపారు . అధునాతన లోహాలు క్లిష్టమైన ఖనిజాల గురించి పరిశోధనారంగ ప్రముఖులు శాస్త్రవేత్తలు, విద్యాసంస్థలు పరిశ్రమల ప్రతినిధులు చర్చిస్తారన్నారు. భారత దేశ ప్రధాని పిలుపు "ఆత్మనిర్భర్ భారత్" కు అనుసంధాన%శీ%గా దేశ%శీ% పూర్తి స్వాల%శీ%బన దిశగా పరిశోధనలు ముందుకు సాగెందుకు ఈ సదస్సు దోహద పడుతుందని మిధాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణ మూర్తి వివరించారు. ఐఐఎం హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సంజయ్ కుమార్ ఝా హైదరాబాద్ నగరం లోహశాస్త్ర పరిశ్రమలకు, పరిశోధన సంస్థలకు పుట్టిల్లుగా అభివర్ణించారు. మూడు రోజులపాటు జరిగే సదస్సులో లోహశాస్త్ర రంగంలో విశేషమైన కృషి చేసిన శాస్త్రవేత్తలకు ప్రతిష్టాకరమైన పురస్కారాలను అందజేస్తామని కన్వీనర్ ఆచార్య భానుశంకరరావు తెలిపారు.

## మేడ్చల్ జిల్లాలో జరిగే దీక్షా దివాస్ ప్రాంగణానికి తరలి వెళ్లిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ పరిధిలో శనివారం దీక్షా దివాస్ సందర్భంగా డివిజన్ లోని వై జంక్షన్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా వందనం చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న దీక్షా దివాస్ వేడుకల కార్యక్రమానికి గులాబీ సైనికులతో కలిసి తరలివెళ్లారు.

## ఆకట్టుకున్న నర్తన రవళి నృత్య ప్రదర్శనలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : కళానృత్యనికేతన్ వార్షికోత్సవ వేడుకలు నర్తన రవళి అనే శీర్షికతో భారతీయ విద్యా భవన్ లో శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసిద్ధ కూచిపూడి గురువులు డా. వనజ ఉదయ్, డా. పెండ్యాల భారతి , డీ. నారాయణమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.. కళా నృత్య నికేతన్ సంస్థ 2007 లో ముచ్చటగా ముగ్గురితో ప్రారంభించి నేడు మూడు నృత్య అకాడమీలతో దాదాపుగా 560 మంది విద్యార్థులతో కళకళలాడుతుందన్నారు . అకాడమిలో చాలామంది విద్యార్థులు సర్టిఫికెట్, డిప్లమా, మాస్టర్స్ చేశారు. రాష్ట్రంలను కాకుండా దేశ విదేశాలలో థాయిలాండ్, అండమాన్, బ్యాంకాక్, దేశాలలో కూడా వీళ్ళు నర్తించారు. వందే భారత్ పోటీలలో బహుమతి పొంది రాష్ట్రపతి,ప్రధానమంత్రి ముందు కూడా నర్తించారని పేర్కొన్నారు. అనంతరం వెబ్ సైట్ ను %ఖఖఖ.ఎఅఆ ఖబఎష్రఝఆజాబ.ుఆ.ఏఎ% ప్రారంభించారు. సభకు ముందు కాళానృత్యనికేతన్ వ్యవస్థాపకురాలు, దర్శకులు గురు డాక్టర్ బిందు అభినయ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన వినాయక అభినుతి, ఆనందతాండవం, కృష్ణ శబ్దం,మార్కండేయ చరిత్ర, విసరో భాగ్యం, అదిగో అల్లదిగో, మరకతమణిమయ వంటి అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాళా నృత్యనికేతన్ వివిధ శాఖలకు చెందిన సుమారు 153 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నూతన డిసిసి ప్రెసిడెంట్ దీపక్ జాన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సాయిబాబా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్.

## తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలి : ఎమ్మెల్యే వివేకానంద




దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలని, కెసిఆర్ ని మరో మారు ముఖ్యమంత్రి చేసేవరకు ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పనిచేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ ని మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మండలం, మల్లంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలు తొలగించి, ఆ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని కోరుతూ శనివారం ఆకుల సతీష్, ఆంజనేయులు కలిసి దుండిగల్ ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ మాల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 258 నందు4.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదని, అందులో గతంలో రైతు బజార్ కోసం పనులు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ భూమి నందు దాదాపు ఎకరం వరకు ఆక్రమణ అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయని, ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని ఉన్న 4.25 ఎకరాల (100 కోట్ల విలువైన) ప్రభుత్వ స్థలం 90శాతం ఖాళీగా ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడం వల్ల ఆక్రమణకు గురవుతుందన్నారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలంలో మల్లంపేట ప్రభుత్వ పాఠశాల ప్రతి వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల మునిగిపోతుందని, ప్రభుత్వ పాఠశాలకి, గతంలో రైతు బజార్ కోసం కేటాయించిన విధంగా దీనిని కేటాయించాలని కోరారు. అలాగే ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలన్నారు. తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణలను తొలగించే ప్రజా అవసరాల కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పండు, హరిదాస్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పనలో కాంగ్రెస్ ఘోర వైఫల్యం : మంగేష్, జైశ్రీరాం కిరణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించా ల్సిందేనని బీజేపీ ఓబీసీ నాయకులు డిమాం డ్ చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మల్కాజి గిరి ఓబీసీ మోర్చా కన్వీనర్ జైశ్రీరాం కిరణ్
ఆధ్వర్యంలో సఫిల్ గూడ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దహనం చేసి నిరసనను వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్య క్షుడు మంగేష్ కుమార్, మల్కాజిగిరి నియో జకవర్గ కన్వీనర్ జైశ్రీరాం కిరణ్ మాట్లాడుతూ , బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామ ని కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం వాటిని అమలు చేస్తామని హామీని చ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికలు ముగిసిన తర్వాత, బీసీలకు మొండి చెయ్యి చూపి, తన నిజ స్వరూపం చూపించారని ఘటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 46 విడుద ల చేసి తద్వా రా బీసీలను మరో మారు మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల సమయంలో బీసీలను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటుందని విమ ర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్త శు ద్ధి లేనే లేదని దీనిని బట్టి స్పష్టమైందని వారు దుయ్యబట్టారు. ఇక వచ్చే అన్ని ఎన్ని కల్లో బీసీలు అందరం ఏకమై కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత కల్పించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ చేసిన బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో వెంటనే చేర్చాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం
వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాన మంత్రి, రాష్ట్రపతిని కలవాలని వారు సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు చట్టబద్ధత కల్పించక పోతే తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పద ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌలీకర్ ఆనంద్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్ కే శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీని వాస్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచం దర్ గౌడ్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు ప్రియతం రామకృష్ణ, ప్రసన్న కుమారి, చింత కుంట విఠోబా,గణేష్ ముదిరాజ్, ఓం ప్రకాష్, సంతోష్, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## "బీగాలు ఇంటి గుమ్మానికే వేయి మనసు తలపులకు వద్దు!"–తిరుమల వెంకటస్వామి



ముషీరాబాద్,మేజర్న్యూస్ : 'చమక్కులు–తళుక్కులు' తాజా పుస్తకాన్ని వెలువరించారు కవి తిరుమల వెంకట స్వామి. ఇది స్వామిది 25వ పుస్తకం. పంజాగుట్ట మాతానగర్లో ప్రీమియర్ కో–ఎడ్యుకేషన్ అకాడమీ కరస్పాండెంట్గా వ్యవహరించారు. 72పేజీల ఈ పుస్తకాన్ని ద్విపద కవిత్వాన్ని రచయిత రఘుశ్రీకి కవి తిరుమల వెంకటస్వామి అంకి తమిచ్చారు. మనమంతా అమ్మానాన్నపోతలే మన పిదప మిగిలేవారు పోతలే–అవును కదా!నీవన్ని తినేవన్ని మన్నే–ఈమన్నే నిన్నాఖరకు కప్పుడకునే దుప్పటి–గొప్ప తాత్త్వికత ఉంది ఈ వాక్యాల్లో!అభిమానమున్న స్వగ్రామము పొలిమేర దాట మనసును కొంత నొప్పించును–నిజమే!నిన్న నిన్నొదులి పోయింది రేపు ఆశకు పుట్టుకవుతుంది!–అవును కదా! ఓర్పు ఒక నే ర్పరితనమ్ము మార్పునకద్దీ మూలమలుపు–సత్యమే!కాయక కాయ పండుకానంటుంది కాసినాక కొమ్మకది ఉండనంటుంది–తాత్వికత ఉంది ఈ వాక్యాల్లో!!...ఈ భావనలన్నీ భావగర్భితంగా, తాత్వికత ను నింపుకున్న జీవితాసారం నింపుకుని ఉన్నాయి. తిరుమల వెంకటస్వామి 25వ రచన 'చమక్కులు–తళుక్కులు' పుస్తకంలోని వాక్యాలు ఇవి. 505 ద్విపదలతో ఈ రచన సాగింది. బీగాలు ఇంటిగుమ్మాలకే వేయి మనసు తలపులకు వద్దు! అనడంలో ఎంతో చమత్కారం, అర్థం ఉంది ..అవునా!!

## సంకల్ప్ దివాస్‌లో జాదవ్ పయెంగ్‌కు అరుదైన గౌరవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్‌సిటీ శిల్పారామం సమీపంలోని మౌంటైన్ హైట్స్‌లో నిర్వహించిన 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధుడైన అస్సాంకు చెందిన పద్మశ్రీ జాదవ్ పయెంగ్‌కు 'సంకల్ప్ కిరణ్' పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుచిరిండియా ఫౌండేషన్ అధినేత లయన్ డాక్టర్ వై. కిరణ్ చేతుల మీదుగా ఈ అరుదైన గౌరవం అందజేశారు. లయన్ డాక్టర్ వై. కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 28న సంకల్ప్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. గడిచిన రెండు దశాబ్దాలుగా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి గౌరవించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత. గతంలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎన్నో ప్రముఖులు ఈ వేదికపై సత్కారాలు అందుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఈ సందర్భంగా లయన్ డాక్టర్ వై. కిరణ్ మాట్లాడుతూ తన పుట్టినరోజును అర్థవంతంగా సమాజానికి ఉపయోగపడేలా మలచాలనే సంకల్పంతో సంకల్ప్ దివాస్‌ను ప్రారంభించానన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు గ్రామాలు, 50 పాఠశాలలు, 3 వేల మంది ప్రత్యేక పిల్లల జీవితాల్లో వెలుగు నింపే సేవలు అందిస్తున్నామని తెలిపారు. కేవలం రెండు వేల రూపాయలతో మొదలైన తన ప్రయాణం దేవుడి దయ, తల్లిదండ్రులు నేర్పిన కృషి, పట్టుదల వల్లనే ఈ స్థాయికి చేరిందని చెప్పారు.ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. లయన్ డాక్టర్ వై. కిరణ్ లాంటి వ్యక్తులు సమాజానికి అరుదైన వరమని చెప్పారు. పద్మశ్రీ జాదవ్ పయెంగ్ జీవితం ప్రకృతి ప్రేమకు, పర్యావరణ పరిరక్షణకు నిలువెత్తు నిదర్శనమన్నారు. 1979లో, కేవలం 16 ఏళ్ల వయసులో రోజుకు ఒక మొక్క నాటడంగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, నేడు 550 హెక్టార్లకు పైగా విస్తరించిన అటవీ ప్రాంతాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఈ సేవల వల్లే ఆయనకు "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా గుర్తింపు లభించిందని తెలిపారు.

## దీక్ష దివాస్‌కు తరలిన గులాబీ సైన్యం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ధీక్ష దివాస్ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మల్కాజిగిరి చౌరస్తా నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, మోనార్ భాగ్యానంద్ రావు, ఉపేందర్, అమీనుద్దీన్,మండలి చిన్నాయాదవ్, ఎస్ కే బాబా, జోగు శ్రీనివాస్, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివస్‌కు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

## బైక్ ర్యాలీలో పాల్గొన్న శాసనసభ్యులు పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా దివస్‌ను పురస్కరించుకొని సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాయి. సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఈ ర్యాలీని పద్మారావు గౌడ్ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ భవన్‌కు తరలిసన ఈ ర్యాలీలో పాల్గొన్న పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ విధానాలే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్షగా నిలుస్తాయని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత రమేష్, యువ నేత రామేశ్వర్ గౌడ్, సమన్వయ కర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు. గులాబీ జండాలు రెపరెపలాడుతోండగా, ఖండువాలు వేసుకున్న కార్యకర్తలు కేసీఆర్, పద్మారావు గౌడ్, తెలంగాణ నినాదాలతో హోరెత్తిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. వేలాది వాహనాలు ర్యాలీలో తరలిరావడంతో సికింద్రాబాద్‌లోని అన్ని రహదారులు గులాబీ మయంగా మారిపోయాయి.

# హైకోర్టు తీర్పును గౌరవించి ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి

### ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

### సమస్యల పరిష్కారం కోరుతూ కార్మిక శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :రోడ్డు రవాణా సంస్థలో నెలకొన్న సమస్యలపై కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు గనులు భూగర్భ శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని పంజాగుట్టలోని ఆయన నివాసంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కొమిరెల్లి రాజిరెడ్డి, డి.గోపాల్ అడిషనల్ జనరల్ సెక్రటరీ బి.యాదయ్య ఉపాధ్యక్షులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా ఆర్టీసీలో యూనియన్ల కార్యకలాపాలకు అనుమతించాలని, హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని కోరినట్లు తెలిపారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలకు అనుమతించడం లేదు. అడిగే నాయకత్వం లేకపోవడం వల్ల అధికారులు కార్మికుల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు 2023 లో 3 మాసాల లోపు ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుపకుండా కాలయాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆర్టీసీలో యూనియన్లను అనుమతించ పోవడం వలన 2021 నుండి రావాల్సిన వేతనం సవరణ మరియు 2025 నుండి రావాల్సిన రెండవ వేతనం సవరణ జరుగక పోవడం వలన కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తే ఆర్టీసీలో యూనియన్లను అనుమతిస్తామని హామి ఇచ్చింది.ఆర్టీసీ కార్మికులు వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినది ప్రజా పాలన జరుగుతుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆర్టీసీలో ఒక్క రుపాయి ఖర్చు లేని యూనియన్లను అనుమతించ కు పోవడం వలన కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాబట్టి తమరు కార్మిక శాఖ మంత్రిగా కార్మిక పక్షపాతిగా చొరవ తీసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడి ఆర్టీసీలో యూనియన్లకు అనుమతించే విధంగా హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించే విధంగా ఆదేశాలు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు

# అదనపు మేజిస్ట్రేట్ హోదాలో కేసులను విచారించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్

## 10 గ్యాంగులకు చెందిన 86 మంది బైండోవర్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ముఠా తగాదాల్లో అశాంతి రేపుతున్న అసాంఘిక శక్తులపై నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. పది ప్రధాన ముఠాలకు చెందిన సభ్యులను ఆయన బంజారహిల్స్‌లోని టిజిఐసిసిసికి ప్రత్యేకంగా పిలిపించి,అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో ప్రత్యేక కోర్టును నిర్వహించారు. ప్రధానంగా నగరంలోని సౌత్,సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ పరిధిల్లో ఆధిపత్య పోరు కోసం ఘర్షణ పడుతున్న వారిపై నగర పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీక రించేవిధంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో హత్యలు, హ త్యాయత్నాలకు పాల్పడుతూ,ప్రత్యర్థి ముఠాలపై దాడులకు పాల్పడుతున్న వారిని పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా విచారించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 126కంద 86 మందినినగర పోలీస్ కమీషనర్ బైండోవర్ చేశారు. రాబోయే ఏడాది కాలంపాటు ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడబోమని,సత్ప్రవర్తనతో మెలగాలంటూ వారిచేత సెక్యూరిటీ బాండ్లు రాయించుకున్నారు. బాండ్ రాసిచ్చిన కాల పరిమితిలోపు ఏవరైనా తిగిరి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే,సహించేదిలేదని కమీషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్‌ను రద్దు చేయడంతోపాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు. నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ విచారణ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వారావు,సంబంధిత ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన శక్తి సైన్స్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : సైన్స్ లో అద్భుతమైన శక్తి దాగి ఉందని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాసరావు అన్నారు. ఎనర్జీ సైన్స్ పేరిట అవగాహన సదస్సు సుప్రభాత్ ట్రస్ట్ , బ్లోసమ్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. శ్రీనివాసరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని పేర్కొన్నారు. సైన్స్ పై యువత అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బ్లోసమ్ ఫౌండర్ జయష్ కుమార్ మహేంద్ర మాట్లాడుతూ.. పిరమిడ్ థెరపీతో దీర్ఘకాలిక సమస్యలను దూరం చేయవచ్చున్నారు. సైన్స్ దాగివున్న శక్తిని నేటి యువతకు తెలియజేయడానికి అనేక అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హరీష్ , పిజి కేశవులు, తులసి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన




మల్కాజిగిరి , మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్, విష్ణుపురి కాలనీలలో శనివారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా చేపట్టిన పైప్ లైన్ పనులను ఆయన పరిశీ లించారు.తదుపరి కాలనీవాసులు తమకు భూగర్భ డ్రైనేజీ కావాలని, పాత లైన్ తర చూ పొంగిపొర్లుతోందని కోరడంతో వెంటనే వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, తనకు నివేదిక ఇవ్వాలని కార్పొ రేటర్ కోరారు. నూతనంగా కేటాయిం చిన కార్పొరేటర్ బడ్జెట్ లో ఇక్కడ కావలసిన పైప్ లైన్ కు ప్రతిపాదనలు పెట్టాలని శ్రవణ్ అధి కారులకు సూచించారు. అలాగే స్ట్రీట్ లైట్లు కావాలని కోరగా, ఈ సమస్యను ఎలక్ట్రి కల్ ఏఈ వెంకటేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. రాత్రి పూట ఆకతాయిలు గంజాయి మత్తులో అల్లర్లు సృష్టిస్తున్నారని, పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కాలనీవాసులు కోరారు. సంబంధి త పోలీసులతో మాట్లాడి పెట్రోలింగ్ ఏర్పాటు చేయిస్తానని కార్పొరేటర్ శ్రవణ్ భరోసానిచ్చా రు.ఈ కార్యక్రమంలో వర్క్ స్పెక్టర్ రమేష్,కాలనీ వాసులు కార్తీక్, శ్రీనివాస్, రవి, వాణిశ్రీ, చైతన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## పామ్ ఆయిల్ తప్పుదారి పట్టించే లేబుల్‌లపై, మా మహాజన్ సైన్స్ ఆధారిత వాస్తవాలతో తొలగిస్తున్నారు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తినదగిన నూనెల గురించి పెరుగుతున్న వినియోగదారుల గందరగోళం పెరుగుతున్న ఆన్‌లైన్ తప్పుడు సమాచారం మధ్య, మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ కొత్త ఆరు-భాగాల పాడ్‌కాస్ట్ సిరీస్‌ను ప్రారంభించింది. ఇది భారతీయ కుటుంబాలు సమాచారంతో కూడిన, సైన్స్ ఆధారిత ఎంపికలు చేసుకోవడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సిరీస్ యొక్క మునుపటి డిజిటల్ చొరవలపై నిర్మించబడింది, ఇది మలేషియా పామ్ ఆయిల్ వెనుక ఉన్న పోషకాహారం, సైన్స్ స్థిరత్వాన్ని సరళీకృతం చేయడం ద్వారా మిలియన్ల మంది భారతీయ వినియోగదారులను చేరుకుంది. ఈ సిరీస్‌లోని మొదటి రెండు పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లలో పోషకాహార నిపుణురాలు సృష్టికర్త లీమా మహాజన్ అతిథిగా ఉన్నారు. ఈ పాడ్‌కాస్ట్ సాపేక్ష వంటగది సంభాషణలను ఆరోగ్యం, ఆహార కొవ్వులు, స్థిరత్వం తప్పుదారి పట్టించే మార్కెటింగ్ లేబుల్‌లపై ఆధారాల ఆధారిత అంతర్దృష్టులతో మిళితం చేస్తుంది. ప్రతి ఎపిసోడ్ విస్తృతంగా వ్యాపించే అపోహలను విచ్ఛిన్నం చేస్తుంది. శ్రోతలకు రోజువారీ వంట కోసం స్పష్టమైన, ఆచరణాత్మక మైన టేకావేలను అందిస్తుంది. పామాయిల్‌లో టోకోట్రియానాల్స్ కెరోటినాయిడ్లు (ఎర్ర పామాయిల్‌లో) పుష్కలంగా ఉన్నాయని చూపించే ప్రస్తుత పరిశోధనలను ఈ సిరీస్ సమగ్రపరుస్తుంది, వాటి యాంటీఆక్సిడెంట్ సంభావ్య కార్డియో మెటబోలిక్ ప్రయోజనాలకు గుర్తించబడిన సమ్మేళనాలు. పామాయిల్ సహజంగా కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది, ఎందుకంటే కొలెస్ట్రాల్ జంతువుల ఆధారిత కొవ్వులలో మాత్రమే కనిపిస్తుం ది. సమతుల్య ఆహారంలో భాగంగా వినియోగించినప్పు డు, పామాయిల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తటస్థ ప్రభావాన్ని చూపుతుంది. పాడ్‌కాస్ట్ ఐసిఎంఆర్ - ఎన్‌ఐఎన్ ఆహార మార్గదర్శకాలను పునరుద్ఘాటిస్తుంది, ఇది కనిపించే కొవ్వులను రోజుకు వ్యక్తికి 25%-%30 గ్రాములకు పరిమితం చేయాలని సమతుల్య కొవ్వు ఆమ్ల ప్రొఫైల్‌ను నిర్వహించడానికి బహుళ మొక్కల ఆధారిత నూనెలను తిప్పాలని సిఫార్సు చేస్తుంది. ఈ సందర్భంలో, పామాయిల్ భారతీయ వంట విధానాలకు అనువైన అనేక ఆరోగ్యకరమైన ఎంపికలలో ఒకటిగా ఉంచబడింది. శాస్త్రీయ వాస్త వాల ద్వారా ఎంపిఓసి వినియోగదారులకు సమాచారం సమతుల్య ఎంపికలు చేసుకునేలా అధికారం ఇవ్వడానికి స్పష్టత, సందర్భం మరియు ఖచ్చితత్వాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది.

# స్థానిక ఎన్నికలను వాయిదావేయాలి

● వేలాదిగా తరలివచ్చిన బిసిల తిరుగుబాటు ప్రదర్శనలో ఆర్.కృష్ణయ్య డిమాండ్ ● బషీర్‌బాగ్ చౌరస్తా నుండి బాబూ జగ్‌జీవన్‌రాం విగ్రహం ప్రదర్శన.

● నినాదాలతో హోరెత్తిన తిరుగుబాటు ప్రదర్శన ● బిసిలను మోసం చేయడమే రోల్‌మాడలా - డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైకోర్టుకు సమర్పించిన డెడికేటెడ్ కమిషన్ నివేదికలలో ప్రామాణిక పద్ధతులు పాటించలేదని హైకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసినప్పటికీ, రిజర్వేషన్‌ల కేటాయింపులో అన్యాయం జరిగిందని సాక్షాత్తు రాష్ట్ర బిసి కమిషన్ తప్పు పట్టినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లడం నియంతృత్వ పోకడ, ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఒకవైపు హైకోర్టు అసంతృప్తి చెందడం, మరో వైపు రిజర్వేషన్‌ల ప్రక్రియతో ఆ వర్గాలకు అన్యాయం జరుగుతుందని బిసి కమిషన్ స్పష్టంగా తెలియజేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. అలా కాకుండా మొండి వైఖరితో ఎన్నికలు నిర్వహించాలని చూస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. శనివారం బిసి జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ చౌరస్తా నుండి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు బిసి తిరుగుబాటు ప్రదర్శన నిర్వహించారు. ఈ భారి ప్రదర్శనకు జిల్లపల్లి అంజి, మోదీ రాందేవ్ అధ్యక్షత వహించగా, వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, బిసి సంఘాల ప్రతినిధులు, మేధావులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసిల తిరుగుబాటు ప్రదర్శన అనంతరం జరిగిన సభలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ.... ప్రభుత్వం వెంటనే ఎన్నికలను వాయిదావేసి, 42% బిసి రిజర్వేషన్‌ల అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవానికి, మనోభావాలకు భంగం కలిగిస్తూ, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగినప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ మున్నగు అనేక దేశాలలో ఏం జరిగిందో రేవంత్ ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలని కృష్ణయ్య హితవు పలికారు. రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ.... చట్టసభలను, హైకోర్టును, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, రేవంత్ ప్రభుత్వం నియంతృత్వ వైఖరితో పాలన కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డా. ర్యాగ రుషి అరుణ్‌కుమార్ ప్రసంగిస్తూ.... ప్రభుత్వం బీసీ లకు మేలు చేయాల్సిందిపోయి, రహస్య ఎజెండాలతో కీడుచేసే పనులను చేపడుతున్నదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు కొండ దేవయ్య, బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రాష్ట్ర బిసి యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మోదీ రాందేవ్, బిసి సంక్షేమ సంఘం నాయకులు సి.రాజేందర్, అనంతయ్య, భీంరాజ్, లింగయ్య యాదవ్, రాజునేత, బిసి కుల, విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ, సర్పంచ్ సంఘాల నేతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నా జయప్రదం చేద్దాం

### టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టీయూడబ్ల్యూజే) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కూకట్పల్లి లో జర్నలిస్టులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే జర్నలిస్టులకు ఎలాంటి సదుపాయాలు కలగడం లేదన్నారు. అక్రిడేషన్ కార్డుల విడుదలపై జాప్యం చేయడం తగదన్నారు. ఆరోగ్య స్కీం, ఇండ్లపట్టాల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. మధ్యతరగతి చెందిన



కుటుంబాలకు చెందినవారే జర్నలిజంలో ఎక్కువగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డిసెంబర్ 3న చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మామిడాల రవీందర్ రెడ్డి, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తోట్ల పరమేష్, కూకట్పల్లి అధ్యక్షులు ఎం ఏ కరీం, జిల్లా సహాయ కార్యదర్శి గంగరాజు, జర్నలిస్టులు హరి, సాగర్, మారుతి, ప్రవీణ్, రాము, సోమిరెడ్డి, వెంకట్, రాకేష్, ఆనంద రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చా గోష్టి : ఐద్వా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఐద్వా 14వ జాతీయ మహాసభల నేపథ్యంలో మహిళలు నేటి సవాళ్ళు-అంశంపై ఐద్వా తెలంగాణ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో చర్చాగోష్టి నిర్వహించారు.ఐద్వా అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి, ప్రధానకార్యదర్శి మల్లా లక్ష్మి,కేఎన్ ఆశాలత, జర్నలిస్టు రాజకుమారి,విజయబండారు రచయిత్రి, సలీమ కవయిత్రి, ఉదయలక్ష్మి జర్నలిస్టు, విజయ రత్న, గాయత్రి,రచయిత్రి అత్తలూరివిజయలక్ష్మి,కస్తూరి అలివేణి, వీ.కవితలు పాల్గొన్నారు.మహిళలపై ,బాలలపై హింసను ప్రేరేపించే సైట్స్‌ను ప్రభుత్వం నిషేధించాలని ఐద్వా కోరింది. మానసిక హింసను గుర్తించి ఎదుర్కోవాలని కోరారు.పనిప్రదేశంలో మహిళలపై హింసను ఉండరాదన్నారు.

## భారతీయ స్త్రీత్వానికి, గౌరవానికి చిహ్నంగా చీర కట్టు నిలుస్తుంది....




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతీయ స్త్రీత్వానికి, గౌరవానికి చిహ్నంగా, నిర్వచనంగా చీరకట్టు ప్రతీకలని రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజనీప్రియ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ డైరెక్టర్ డాక్టర్ ఆస్త అన్నారు. శనివారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ-2025 పేరిట శ్రీనగర్కాలనీలోని సత్యసాయినిగమాగమంలో డిసెంబర్ 3 నుండి 10వరకూ నిర్వహించనున్న సిల్క్ ఎగ్జిబిషన్ కు సంబందించిన పోస్టర్ ని వారు రీజినల్ హెడ్ ఫర్ డెవలెప్మెంట్ ఆఫ్ కమీషనర్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ అరుణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని చేనేతకారుల రూపొందించిన ప్రత్యేక సిల్క్ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో వినియోగదారులు అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలోని వివిధ నగరాలకు చెందిన హస్తకళాకారుల చేతిలో అందంగా తయారైన చేనేత చీరలను భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా సిల్క్ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్లు పేర్కొన్నారు. చేనేతకారుల ఉత్పత్తులను మరింత ఆదరణ రావాలని, మహిళలు చేనేతవస్త్రాలను ధరించి మన భారతీయ వైభవాన్ని భావితరాలకు అందించేలా చేయాలని, సిల్క్ ఎగ్జిబిషన్లను మహిళలు ఆదరించాలని డాక్టర్ అరుణ్ కుమార్ కోరారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావుల కృషిని వారు అభినందించారు.

## అయ్యప్ప పూజ



బీజేపీ యువమోర్చానేత దినేష్ మొదటిసారి అయ్యప్ప మాల వేసుకోవడం విశేషం.అయ్యప్పపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గతామూర్తి ,బీజేపీ నేత ఆదిత్య,రాజిరెడ్డి(వీహెచ్‌పీ), ఉపేందర్‌రెడ్డి, పవన్ తదితరులు హాజరయ్యారు. సోమవారం శబరిమల దినేష్ పయనమవుతున్న సందర్భంగా అయ్యప్పపూజ వైభవంగా నిర్వహించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## వనస్థలిపురం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో డిసెంబర్ 3 వరకు మైన్ డైమండ్ షో




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రపంచంలో అతి పెద్ద జ్యువెల్లరి సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూమ్‌లో మైన్ డైమండ్ షో ని ప్రారంభించింది. మలబర్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యువెల్లరి బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ వనస్థలిపురం షో రూమ్‌లో ప్రత్యేక ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షో సంస్థ ప్రతినిధులు, వినియోగదారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. ఈ షోలో రోజు దరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. వినియోగదారులు న చ్చి సొంతం చేసుకునే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూమ్‌లో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చయాలనుకున్న బంగారం విలువలతో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని, తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చన్నారు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికరబరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాలం ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారం, వజ్రాల పై 100 శాతం విలువ, నూరు శాతం బి. ఐ. ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్‌యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 శాతం పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బై బ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వినియోగదారులు, శ్రేయోభిలాషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పిల్లలకు ఆటల పట్ల ఆసక్తిని పెంచాలి

### అరొబిందో ఫార్మా డైరెక్టర్ ఎం.మదన్ మోహన్‌రెడ్డి

### మధురానగర్‌లో ముగిసిన తెలంగాణ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025









వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పిల్లలకు ఆటల పట్ల ఆసక్తిని పెంచాలని, ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని అరొబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఎం.మదన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-15 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ముగింపు, బహుమతుల ప్రదానోత్సవం మధురానగర్‌లోని దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియంలో శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.మదన్ మోహ న్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటల పట్ల ఆసక్తిని పెంచాలని సూచించారు. నేటి సమాజంలో కేవలం చదువు పట్లనే శ్రద్ధ కనబరుస్తున్నారని, అది సరికాదని, చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలన్నారు. దీనిపై తల్లిదం డ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు చిన్నప్పటినుండే ఎక్కడై నా మాట్లాడడం నేర్చుకోవాలని, స్టేజ్ ఫియర్‌ను వదిలిపెట్టినప్పుడే ఉన్నత విజయా లను సాధిస్తారన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓడిపోయినవారు నిరుత్సాహపడకుండా సాధనచేస్తే తిరిగి విజేతలుగా నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. కాగా, మధు రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయి అండర్ 15 ఓపెన్ బ్యాడ్మిం టన్ పోటీలను ఇంత చక్కగా నిర్వహించడం హర్షణీయమని, దీనికి సహకరించిన దాతలను కూడా ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్, అర్జున అవార్డీ బి.సాయి ప్రణీత్, లెజెండ్ షేవింగ్ బ్లేడ్స్ అండ్ డిస్పోజేబుల్ రేజర్స్ ఎండీ పి.సుబ్బారావు, ఎం.ఎల్.ఆర్ మోటార్స్ అధినేత ఎం.లోకేశ్వరరావు, బ్యాడ్మింటన్ ప్లేయర్ బాబు తదితరులు మాట్లాడుతూ మధురానగర్ అసోసియేషన్ కృషిని అభినందించారు. బీసీసీఐ ఎపెక్స్ కౌన్సిల్ మెంబర్, హైదరాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.చాముండేశ్వర నాథ్ మాట్లాడుతూ క్రీడాకారుల కు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని, మధురానగర్‌లో ఇంత చక్కగా టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇంచార్జి ప్రెసిడెంట్ అండ్ టోర్నమెంట్ కన్వీనర్ ఎన్.వీ.మనోహర్‌రావు మాట్లాడుతూ తాము రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ విధంగా టోర్నమెంట్స్ నిర్వహిస్తుంటామని, దీనికోసం తమ కార్యవర్గం, సిబ్బంది అందరూ ఎంతో శ్రమించడం వల్లనే ఇంత విజయవంతంగా చేపట్టగలు గుతున్నామన్నారు. అదేవిధంగా తమకు సహకరించిన దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మధురానగర్ కాలనీలోని దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియమైనా, ఇంకేదైనా తమ కాలనీలోని పెద్దలు అందజేసిన వాటిని కాపాడుకొని అభివృద్ధిపర్చుడం, కాలనీ వాసుల ప్రయో జనాల కోసం ఉపయోగపడేలా వినియోగించే గురుతర బాధ్యత తమపై ఉందని వెల్లడి ంచారు. కార్యక్రమంలో మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి.హను మంతరావు యాదవ్, ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, బ్యాడ్మిం టన్ క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదం డ్రులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల పాదచారుల భద్రతను పరిశీలించిన సీఐ రామచందర్ రావు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో మార్కెట్ ఇన్ స్పెక్టర్ రామచందర్ రావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్టేషన్ సమీపంలోనే ఉన్న మద్యం దుకాణం వద్ద పాదాచారులకు, ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పర్మిట్ రూమ్ లోపలే మద్యం సేవించే విదంగా చూడాలని, త్రాగు బోతుల కారణంగా ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు జరిగితే మీ పైనే చర్యలు తీసుకోవలసి వస్తుందని నిర్వాహకులను హెచ్చరించారు.

## అయ్యప్ప బట్టలు వేసుకొని విధులకు రావద్దనడం హేయం

● దీక్ష సమయంలో విధుల్లో ఉండే పోలీస్ స్వాములకు కొంత వెసులుబాటు కల్పించాలి ● సెలువులు కూడా ఇచ్చి ప్రోత్సహించాలి ● తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅయ్యప్ప స్వాములకు పోలీస్ శాఖలో జరిగిన అవమానాన్ని అయ్యప్ప మాల వేసుకొని విధులకు రావద్దని డిసిపి స్థాయి అధికారి చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షుడు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అయ్యప్ప స్వాములకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వేదించడం అయ్యప్ప బట్టలు వేసుకొని రావద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమని, హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరూ అయ్యప్ప దీక్ష, శివ దీక్ష, భవాని దీక్ష,హనుమాన్ దీక్షలు ఎంతో నియమ నిష్టలతో చేయడం జరుగుతుందని, శ్రీ మల్లికార్జున భక్త సమజం ఆధ్వర్యంలో తాము పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అయ్యప్ప దీక్ష, శివ దీక్ష, హనుమాన్ దీక్ష స్వాములకు ప్రభుత్వం తరుపున ఒక జీవో విడుదల చేసి దీక్ష చేయడానికి సమయంలో కొంత వెసులు బాటు కల్పించి జీతభత్యాలు కూడాసక్రమంగా ఇచ్చి సెలువులు కూడా ఇచ్చి ప్రోత్సహించాలని భక్త సమాజం నిర్ణయించడం జరిగిందని సతీష్‌కుమార్ గురు స్వామి తెలిపారు. ఇతర మతాల వారికి వాళ్ల ప్రార్దనలకు సమయమిచ్చినపుడు మన హింధూ ధర్మంలో పోలీస్ శాఖ అయ్యప్ప భక్తులను అవమానించడాన్ని భక్త సమాజం ఖండిస్తుందని తెలిపారు.

## నేడు బిసిల రాజకీయ యుద్ధభేరి సభ

● బిసిలు కదిలిరావాలి ● అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడాన్ని నిరసిస్తు, 42 శాతం బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలని ప్రధాన డిమాండ్‌తో ఈనెల 30వ తేదీన బిసిల చలో హైదరాబాద్, బిసిల రాజకీయ యుద్ధభేరి బిసిలంతా కదిలి రావాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద ఆదివారం 11 గంటల నుండి జరిగే బిసిల రాజకీయ యుద్ధ భేరి కార్యక్రమానికి బిసి నేతల, ప్రముఖులు హాజరవుతున్నారని బిసిలంతా పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత 'ఆదినారాయణ' జన్మదిన వేడుక




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు రెడ్డి ఆదినారాయణ ముదిరాజ్ జన్మదిన వేడుక శనివారం ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ఆనందోత్సాహాల నడుమ పుట్టినరోజు వేడుకను జరుపుకు న్నారు. మౌలాలి చౌరస్తాలోని తన నివాసం లో ఆయన చేత కేక్ కట్ చేయించి, ఆయన కు తినిపించారు. హ్యాపీ బర్త్ డే 'ఆది' అన్న అంటూ బంధుమిత్రులు, పలువురు నాయ కులు, శ్రేయోభిలాషులు ఫోన్ ద్వారా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉషశ్రీ, మహ్మద్ ఉస్మాన్, సంతోష్ గుప్తా, రోలెక్స్ గణేష్, మారుతీ ప్రసాద్, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరిక





ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని రోడ్లపై వాహనదారులు నిర్లక్ష్యంగా నడుచుకోవడం వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగల్ %ఇ% రోడ్ నందు ట్రాఫిక్ నియంత్రణ,వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి కృష్ణయ్య మాట్లాడుతూ, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు. రోజు రోజు నగర రోడ్లపై వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. కానీ కొంతమంది వాహనదారులు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా దూసుకెళ్లడం వంటి చర్యలతో తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తున్నారు. ఇది అసహించదగ్గ విషయం అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్ర నేరమని, మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కూడా చట్టపరమైన శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. **సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలి:** ఇక సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. "తెలియని వ్యక్తులు ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపి బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు అడుగుతారు. వారు చెప్పిన మాటలు నమ్మి సమాచారం ఇవ్వకూడదు. అలాంటి మోసాలు ఆర్థిక దోపిడీలకు దారితీస్తాయని తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా గంజాయి క్రమ విక్రయాలు జరుగుతున్నాయని, యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి బానిసలై తమ జీవితాలను చీకటిలోకి నెట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఏ ప్రదేశాలకు వెళ్తున్నారు అనే విషయాలను గమనించాలని ఆయన సూచించారు. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీ పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ కృష్ణయ్య హామీ ఇచ్చారు.

**రోడ్లపై నిబంధనలు పాటించండి హెల్మెట్ ధరించండి..** రోడ్లపై నిబంధనలు పాటించండి హెల్మెట్ ధరించండి. సిగ్నల్స్ వద్ద ఆగండి. మీరే కాదు, మీ కుటుంబం కూడా మీ కోసం ఎదురు చూస్తోంది. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్విచ్ఛెకో సంస్థ సస్టైనబిలిటీ ఆన్ వీల్స్ ప్రదర్శన



సనత్ నగర్,మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చెత్త నిర్వహణలో వినూత్న పరిష్కారాలను అందిస్తున్న స్విచ్ఛెకో సంస్థ తమ ప్రత్యేక వాహనం సస్టైనబిలిటీ ఆన్ వీల్స్ ను ఇటీవల స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌లో విజయవంతంగా ప్రదర్శించింది. ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకుడు అక్షయ్ దేశ్‌పాండే, సహ-స్థాపకులు నాగరాజ్ యాదవ్,శ్రీనివాస మూర్తి, దిలీప్,అశుతోష్,సపోర్ట్ టీమ్ సమక్షంలో ఈ వాహనాన్ని అక్కడికక్కడే ఆపరేట్ చేసి చూపించారన్నారు. బేలింగ్ (చెత్తను కట్టలుగా కట్టడం),ష్రెడ్డింగ్ (ముక్కలు చేయడం),మొబైల్ రీసైక్లింగ్ వంటి కీలకమైన ఆన్-సైట్ ఫీచర్స్‌ను లైవ్‌గా చూపించడం ద్వారా అధికారులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ వినూత్న ఆవిష్కరణను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు అభినందించారన్నారు. సుస్థిర వ్యర్థాల నిర్వహణ కోసం ఇలాంటి పరిష్కారాలను విస్తరించేందుకు పూర్తి మద్దతు తెలిపారన్నారు. భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడే విలువైన సూచనలు అందించారన్నారు. స్వచ్ఛమైన, స్మార్ట్ కమ్యూనిటీల కోసం ఆన్-సైట్ సస్టైనబుల్ సొల్యూషన్స్‌ను అందించే దిశగా స్విచ్ఛెకో ఈ ప్రదర్శనతో మరో ముఖ్యమైన అడుగు వేసిందని ప్రకటించారు.

## నాగోల్‌లో యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నాగోల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల బై ఎలక్షన్లలో గెలుపొందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు సన్మానించారు. రాష్ట్రంలో యాదవుల తరపున గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే అని వారు కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల శ్రేయస్సు కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. యాదవులు కష్టజీవులు అని, రాజకీయాల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓయులో రాజ్యాంగ దినోత్సవం సెమినార్ విజయవంతం చేయాలి

### • మన ఆలోచన సాధన సమితి (మాస్) • అధ్యక్షుడు కటకం నర్సింగరావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: జ్యోతిరావు బాబా పూలే స్ఫూర్తితో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బీసీ /ఓబీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, మరియు రాజకీయాలలో, అభివృద్ధి చెందడం కోసం పొందుపరిచిన అనేక అంశాలు ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో రాజకీయ ప్రకాంపనాలు సృష్టిస్తున్నాయి. ఏ ఏ అంశాలు, ఎక్కడ, ఎలా అమలైనయి అనే విషయాలు, చాలామంది ఉద్యమకారులకు, సామాజిక వేతలకు అర్థం కావలసి ఉంది. మన హక్కులను సాధించడానకి (బీసీ/ఓబీసీ)లు, ఏ రకంగా ఉద్యమించాలి, కార్యాచరణ తయారు చేసుకోవాలి, అనే అంశాలను కొద్దిమంది నిష్ణాతులైన ప్రముఖుల ద్వారా తెలుసుకోవాలి అని ఆసక్తి ఉన్నవాళ్లతో ఒక సెమినార్ నిర్వహించాలి అని తెలిపారు. రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు దాటి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా, లిమన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తేది 30-11-2025 ఆదివారం మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు, బీసీ సంఘాల నాయకులు, మరియు కుల సంఘాల నాయకులతో కలిసి సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మీరు ఈ కార్యక్రమంలో తప్పక హాజరై బీసీల చైతన్యం కోసం జరిగే ఉద్యమంలో మాకు సహకరించి ముందుకు నడపగలరని మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున గౌడ్ లు కోరారు.

# డిసెంబర్ 1న ముదిరాజ్ మహాసభ తలపెట్టిన నిరసన కార్యక్రమం వాయిదా ..

### -పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా నిర్ణయాన్ని ప్రకటించిన కాసాని వీరేష్ ముదిరాజ్

### -మండలాల వారిగా అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభలు - నిర్వహించాలని పిలుపు

హైదరాబాద్, మేజర్ న్యూస్: డిసెంబర్ 1న బీసీ"ఏ" సాధన కోసం ఇచ్చిన పిలుపును అఖిల భారత కోలీ సమాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ వాయిదా వేశారు...ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హొటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఈ వాయిదా విషయాన్ని ప్రకటించారు...పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావించడం ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీని ఖరారు చేయడంతో రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు కూడా తలెత్తాయి. అందుచేత డిసెంబర్ 1న ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు హైవే దిగ్బంధం నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు వీరేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ ...నేను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సోదరులు కార్యక్రమం నిర్వహించడానికి సన్నద్ధమయ్యారని అయినప్పటికీ మనలోని మన సోదరులు, బంధుమిత్రులు, ముదిరాజ్ నాయకులు ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు. వారి విజయం మనందరి బాధ్యత%ా% మన సంఘటిత మద్దతు వారికి అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో, వారి అభ్యర్థన, సూచన మేరకు డిసెంబర్ 1న జరగాల్సిన హైవే దిగ్బంధం మరియు ఇతర



నిరసన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహించి,భవిష్యత్తులో మనం చేపట్టబోయే కార్యక్రమాల తేదీలను, తీరుతెన్నులను, మన పోరాటం తదుపరి దశ..ఇవన్నీ సమష్టిగా చర్చించి నిర్ణయించుకుందామని పేర్కొన్నారు.

# హయత్ నగర్‌లో దీక్షా దివస్



హయత్ నగర్, మేజర్ న్యూస్: నవంబర్ 29 దీక్షా దివాస్ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ చౌరస్తాలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించే విధంగా డ్రై ఫ్రూట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన రోజు తెలంగాణ గతిని స్థితిని మార్చిన రోజు నవంబర్ 29 అని గుర్తుకు చేశారు. కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాయకులు భాస్కర్ సాగర్, గొరిగే ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



## ట్రేడింగ్ ఫ్రాడ్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ యూనిట్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ట్రేడింగ్ మోసం కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు మహరాష్ట్రలోని నవీ ముంబై,వాషి ప్రాంతంలో అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. నిందితులమీద ఐ.టి. చట్టం సెక్షన్లు 66 సి,66డితోపాటు భారతీయ న్యా సంహిత సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు.అరెస్టు అయిన ఈ ఇద్దరు నిందితులు దేశ వ్యాప్తంగా మొత్తం 12 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు, తెలంగాణ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పి.ఎస్.,హైదరాబాద్,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్,సైబరాబాద్ గచ్చిబౌలికి సంబంధించిన కేసుల్లోకూడ నిందితులన్నారు. అరెస్టు అయిన నిందితుడు ఏ-1 రవి కుమార్‌లాల్(38), ఇతను రియల్ ఏస్టేట్స్ చేస్తుంటాడని,ప్రస్తుతం వాషి, నవీ ముంబైలో నివస్తున్న రవికుమార్ లాల్,ఏ.పికె.ఫైల్ ద్వారా పూణేకు చెందిన విరాజ్ పరారీలో ఉన్నాడన్నారు. ఏ-2 నిందితుడు శివేంద్ర ఆశోక్ సింగ్ (32),ఇతను వ్యాపారిగా పనిచేస్తుంటాడు. ఇతను మ్యూల్ బ్యాంక్ అక్కౌంట్స్(మోసాలకు ఉపయోగించే అకౌంట్లు)తెరిచి,వాటిని ఏ-1కి సరఫరా చేసేవాడు. సైబర్ చేతిలో మోసపోయిన 53 ఏళ్ళ బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి,తాను రెండు మోసాల బృందాల చేతిలో మోసపోయినట్లు ఫిర్యాదు చేశాడు. ఈ బృందాల ఫ్లేమ్స్ అలయన్స్,మనోత్ క్యాపిటల్ ఇన్వేస్ట్‌మెంట్ లిమిటెడ్ పేర్లతో పనిచేస్తుండేవని, ఈ మోసగాళ్లు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి నిపుణులుగా నమ్మించి, వాట్సాప్‌ద్వారా పరిచేయడం పెంచుకునేవారన్నారు. ఆగస్టు,13వ తేదినుంచి 28వ తేది మధ్యకాలంలో ఏఈజిఐఎస్ అనే నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి,వివిధ బ్యాంకు ఖాతాలల్లో బాధితుడినుంచి రూ.12,30,000 జమ చేయించాడన్నారు. మరిన్ని చెల్లింపులు చేయమని డిమాండ్‌చేసి,లేకపోతే ఇంతకుముందు పెట్టిన డబ్బులు తిరిగి రావంటూ బెదిరించడంఓ,చివరికి తనను నిండా మోసపోయినట్లు భావించి,బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

సైబర్ మోసగాళ్ళ మోసాలు పద్ధతి ఇలా.....

ఈ మోసాల్లో ఒక నిందితుడు అకౌంట్ సప్లయర్‌గా,మరోకరు అకౌంట్ ఆపరేటర్ కమ్ అకౌంట్ ఎస్.ఎం.ఎస్.నంబర్ హ్యాండ్లర్‌గా వ్యవహరిస్తారన్నారు. వీరు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ద్వారా తక్కువ సమయంలో డబుల్ ,ట్రిపుల్ లాభాలు ఇస్తామంటూ ఆఫర్లు ఇస్తారన్నారు. మొదట్లో వారి నకిలీ యాప్‌లో భారీ రాబడిని చూపించి, నమ్మకం పెంచడానికి కొంతవరకు డబ్బు విత్ డ్రా చేసుకోడానికి అనుమతిస్తారని,ఆ తర్వాత, భారీ లాభాల హామీతో మరింత పెట్టుబడి పెట్టమని ప్రలోభపెడతార్నారు. మరింత పెట్టుబడి పెట్టేలా ఆకర్షించడానికి వర్చువల్ లాభాలను స్క్రీన్లలో చూపిస్తారు. బాధితులు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిన తర్వాత డబ్బులు విత్ డ్రా చేయడానికి వీలు లేకుండా వారి కాంటాక్ట్‌లను బ్లాక్ చేస్తారని,నిందితుల నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు,మూడు చెక్ బుక్స్‌ను స్వాధీనం చేసుకుంటారన్నారు. ఈ సైబర్ నేరగాళ్ళను అరెస్టు చేయడంలో ఇన్‌స్పెక్టర్ పి. ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. షేక్ అజీజ్,ఇతర సిబ్బందికల్సి ఈ కేసును ఛేధించారు.

సైబర్ మోసాలపట్ల జాగ్రత్త ఉండాలంటూ నగర ప్రజలకు విజ్ఞప్తి చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.....

సైబర్ క్రైమ్,ఆర్థిక మోసాలనుంచి రక్షణ పొందడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తక్కువ సమయంలో భారీ లాభాలు, మల్లీ బ్యాగర్ స్టాక్ సూచయనలు,ఐ.పి.ఓ.లు,మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు వంటి ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ ఆఫర్లపట్ల అతి జాగ్రత్త వహించాలని సైబర్ క్రైమ్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి మోసపూరిత ఆఫర్లను నమ్మేముందు,మీ ఆర్థిక లేదా వ్యక్తిగత వివరాలను పంచుకునేముందు సరిగ్గా నిర్ధారించుకోవాలని,మోసగాళ్లు ఫేక్ ఇన్‌వెస్ట్‌మెంట్ యాప్‌లు,వెబ్‌సైట్‌లను,ప్రకటనల రూపంలో టెలిగ్రామ్,వాట్సాప్,ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్,ఫేస్‌బుక్‌వంటి వివిధ సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్‌లద్వారా బాధితులను సంప్రదిస్తారన్నారు. ఇలాంటి పథకాలకు సెబీ ఆమోదం ఉండదని,మోసగాళ్లు అధిక రాబడి హామీలు,నకిలీ లాభాల స్క్రీన్ షాట్‌లను ఉపయోగించి పెట్టుబడిదారులను ఆకర్షిస్తారని,డబ్బు కోసమో లేదా ఇతర కారణాల కోసమో తెలిసిన,తెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతాలను ఏట్టి పరిస్థితుల్లోను ఇవ్వవద్దన్నారు. ఏందుకంటే మ్యూల్ ఖాతాలు,సైబర్ క్రైమ్‌లకు ఒక సాధనం,ఒకేవేళ మీరు సైబర్ క్రైమ్ బాధితులైతే వెంటనే 1930కు డయల్ చేయాలని,లేదా సహాయంకోసం సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సైబర్ క్రైమ్ డి.సి.పి. కోరారు.

## దీక్షాదివస్‌కు తరలిన 'గులాబీ దండు'






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఆనాడు కేసీఆర్ చేపట్టిన ఉద్యమ ధీక్ష ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వాతంత్ర్య ఫలాలు అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. దీక్ష దివాస్ ను పురస్కరించుకొని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివా రం కార్పొరేటర్ సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ధీక్ష దివాస్ కార్యక్రమానికి గౌతంనగర్ డివిజన్ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. అదే విధంగా మౌలాలి, వినాయక్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి, నేరేడ్ మెట్ డివిజన్ ల నుంచి గులాబీ దళం భారీ ర్యాలీగా తరలి వెళ్ళింది. డివిజన్ లలో పలు కూడళ్ళలో గులాబీ దండు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి కేసీఆర్ చిత్రప టానికి పాలాభిషేకం చేశారు.జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ అడుగడుగునా బిగ్గరగా నినాదాలు చేస్తూ గులాబీదళం వాహనాలతో ర్యాలీగా తరలి వెళ్లింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందికంటి శ్రీధర్, బద్దం పరుశురాంరెడ్డి, ఏకే మురుగేష్, మేకల రాముయాదవ్, అమీనుద్ధీన్, భాగ్యానంద్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, ఎండి అలీ, గుత్తి రాం చందర్(చందూ), హబీబుద్ధీన్, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి విలువలను వ్యక్తపరిచే ప్రక్రియ కూచిపూడి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : కూచిపూడి కళ అనేది కేవలం నృత్య రూపమే కాకుండా భారతీయ సాంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను వ్యక్తపరిచే ప్రక్రియ అని సంచలన డ్యాన్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ పద్మ కళ్యాణ్ అన్నారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ 21వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు తెలంగాణ సరస్వత పరిషత్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మ కళ్యాణ్ పాల్గొని నృత్యమాల డాన్స్ అకాడమీ డైరెక్టర్ సుధా మాల, నటుడు లోహిత్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ స్కూల్ ను గురువు డాక్టర్ జ్యోతి శేఖర్ 2004లో స్థాపించారని వివరించారు. గత 18 సంవత్సరాలుగా 8కి పైగా శాఖలుగా విస్తరించి దాదాపు 800 మంది విద్యార్థులతో కొనసాగడం సంతోషదాయకమన్నారు. అనేక మంది విద్యార్థులు పిఎస్ విశ్వవిద్యాలయం, ప్రాచీన్ కళా కేంద్రం నుండి నృత్య భూషణ్, నృత్య విశారద్ సర్టిఫికేట్ పొందారని తెలిపారు. విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.నట్టువాంగం డాక్టర్ జ్యోతి శేఖర్ స్వరము వెంపటి శ్రీవల్లి శర్మ, పసుమర్తి దీపిక, మృదంగం శ్రీధరాచార్య, వయోలిన్ కోలంక సాయి కుమార్ , వేణువు ఉమా మహేశ్వరులు, స్పెషల్ ఎఫెక్ట్స్ శ్రీకాంత్ సహకారాన్ని అందించారు.



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ముమ్మర ఏర్పాట్లు

### - డిసెంబర్ 8, 9 తేదీల్లో సదస్సు : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఉజ్వల తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' కోసం భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. డిసెంబరు 8,9 తేదీల్లో నగర శివార్లలోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ఈ విషయమై కోట నీలిమ శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం మేరకు జరుగుతున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి దాదాపు 3వేల మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నామనిపేర్కొన్నారు.బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ట్రంప్ మీడియా, టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్ర, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజవంశీకుడు షేక్ తారిఖ్ అల్ ఖాసిమీ,డాయిచ్ బోర్స్ గ్రూప్ హెడ్ లుడ్విగ్ హెయిన్జెల్మాన్ వంటి ప్రపంచ స్థాయి ప్రముఖులు,సీఈవోలు, పెట్టుబడిదారులు హాజరుకానున్నారని అన్నారు.వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా తయారు చేసిన 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి డిసెంబర్ 9న ఆవిష్కరించనున్నారని వెల్లడించారు.ఈ డాక్యుమెంట్ ద్వారా ఆర్థిక వృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను ప్రపంచ వేదికపై ప్రదర్శిస్తారని వివరించారు.విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు గ్లోబల్ ఇన్నోవేషన్ దిశగా తెలంగాణకున్న అనుకూలతలను చాటి చెప్పడానికి ఈ సదస్సు వేదిక కానుందని స్పష్టం చేశారు.ఈ సదస్సు ముగింపు ఘట్టంగా డిసెంబర్ 13న ప్రపంచ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారని కోట నీలిమ తెలిపారు.ఆయన పాల్గొనే వేడుకలో ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహణ దీనికి అదనపు ఆకర్షణగా నిలవనుందని తెలియజేశారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య



హయత్ నగర్, మేజర్ న్యూస్: ట్రాఫిక్ నిబంధనలో ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య హెచ్చరించారు. శనివారం సాయంత్రం విజిబుల్ హెూలీ సింగ్ కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగోల్ ఎక్స్ రోడ్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.